


స్వాతంత్ర్యం అనేది ఓ కనిపించని మహా అదృష్టం
అది లేనప్పుడు గాని విలువ తెలియదు

- రవీంద్రనాథ్ ఠాగూర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 133 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (12-02-2023) | పేజీలు : 9

## మనది జనసేన కుటుంబం అని గర్వంగా చెప్పుకొందాం

- క్రియాశీలక సభ్యత్వం ఓ భావోద్వేగ ప్రయాణం
- ఆపదలో ఉన్న తోటి కార్యకర్తకు సాయంగా నిలవాలన్నదే పవన్ కళ్యాణ్ సంకల్పం
- మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- కేంద్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ సమీక్షలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన క్రియాశీలక సభ్యత్వం అనేది ఓ భావోద్వేగ ప్రయాణం.. జనసేన పార్టీలో సభ్యులంతా ఒకే కుటుంబం అని చాటి చెప్పే గొప్ప ప్రయత్నం. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే జనసేన క్రియాశీలక సభ్యులకు అనుకోని ప్రమాదంలో చిక్కుకొని కష్టాల్లో ఉంటే ఆర్థికంగా చేయూతనివ్వాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 'సంకల్పించారు' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పండగలా జరగడం, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకునేందుకు ముందుకు రావడం గొప్ప విజయం అన్నారు. జనసేన పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీ, శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా గురువారం ఉదయం హైదరాబాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు విధివిధానాలు, నిబంధనలు, కార్యక్రమ ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "గతంలో జనసేన పార్టీ కార్యకర్తలకు కష్టం వస్తే అంతా ముందుండి సమష్టిగా సాయం చేసేవాళ్లం. దీనిని ఓ క్రమపద్ధతిలో బీమాగా రూపొందించిన ఆలోచన పవన్ కళ్యాణ్‌ది. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కష్ట సమయంలో నిలబడాలనేది పార్టీ ఆశయం. మొదట్లో 90 వేల మంది క్రియాశీలక సభ్యులను జాయిన్ చేశాం. కోవిడ్ సమయంలోనూ రూ.500 కట్టి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తర్వాత ఈ సంఖ్య బాగా పెరిగింది. రెండో విడతలో ఏకంగా 3 లక్షల 30వేల మంది క్రియాశీల సభ్యులుగా చేరారు. ఈసారి ఈ కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. క్రియాశీలక కార్యకర్తకు కష్టం వస్తే, మనమంతా ఉన్నామనే భరోసా వారికి ఇస్తున్నాం. బాధితులకు బీమా క్లెయిమ్ కూడా 60 రోజుల్లో అందేలా పార్టీ లీగల్ విభాగం ప్రయత్నిస్తోంది. సభ్యత్వ నమోదు కోసం కేవలం పార్టీ కార్యకర్తలే కాదు.. సగటు కూలీలు, పేదలు కూడా ఎదురుచూడటం గొప్ప విషయం. గత ఏడాది సభ్యత్వ నమోదు గడువు పూర్తయినా, రాజమహేంద్రవరంలో కొబ్బరిబొండాలు అమ్మే కొందరు కూలీలు గడువు పెంచాలని స్వయంగా కోరడం ఆశ్చర్యానికి గురి చేసింది. తమకు రావల్సిన డబ్బులు వారంలో అందుతాయని, అప్పుడు కచ్చితంగా పార్టీ సభ్యత్వం తీసుకుంటామని వారు చెప్పి గడువు పెంచాలని కోరారు. పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాలుపంచుకోవడం వాలంటీర్లు అదృష్టంగా భావించండి.. సాటి మనిషిని ఆదుకునే గొప్ప కార్యంగా అనుకోండి. భారతదేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ తన కార్యకర్తల కోసం రూపొందించని కార్యక్రమం జనసేన పార్టీ చేపట్టింది. ముఖ్యంగా యువతను గుర్తించాలి.. వారు పార్టీకి వెన్నెముక. క్రియాశీలక సభ్యత్వంలో వారిని ఎక్కువగా భాగస్వాములను చేసేలా పనిచేయాలి. కేవలం కొందరు వ్యక్తులకే కాకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎక్కువమంది పాలుపంచుకునేలా విస్తృతం చేయాల్సిన అవసరం

వివరాలు 4 లో ...

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ 'జనసేన'

- కార్యకర్తలకు భరోసా ఇవ్వాలన్నదే పవన్ కళ్యాణ్ ప్రధాన ఆలోచన
- క్రియాశీలక కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులను అందజేసిన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు




**హైదరాబాద్, (జనస్వరం) :** భారతదేశ రాజకీయ వ్యవస్థలో క్రియాశీలక కార్యకర్తలకు ప్రమాద బీమా అందజేస్తోన్న ఏకైక పార్టీ జనసేన అని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడం గురించి ఆలోచిస్తారని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలకు చెందిన క్రియాశీలక కార్యకర్తల కుటుంబాలకు వారిద్దరి చేతుల మీదుగా ప్రమాద బీమా చెక్కులు అందజేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణించిన క్రియాశీలక కార్యకర్త కావేటి మురళీ కృష్ణ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణించిన క్రియాశీలక కార్యకర్త బి.విజయ్ నాయుడు కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేశారు. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన క్రియాశీలక కార్యకర్త సాగి చిన్న వీరయ్యకు, ఉమ్మడి ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గానికి చెందిన క్రియాశీలక కార్యకర్త ఊడిగం రాజేందర్‌కు

వివరాలు 4 లో ...

## మరణించిన క్రియాశీలక జనసైనికుడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం



**శింగనమల (జనస్వరం) :** నార్పలమండలం, కేశేపల్లి గ్రామనికి చెందిన క్రియాశీలక జనసైనికుడు నీలూరి నారాయణస్వామి ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. నార్పల మండల, జిల్లా నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నీలూరి నారాయణస్వామి భార్య జయంతి తో పాటు కుటుంబ సభ్యులకు పార్టీ తరపున 5 లక్షల రూపాయల చెక్కును జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. టిసి వరుణ్ మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం ప్రతి ఒక్కరు ఖచ్చితంగా చేసుకోవాలని జనసైనికులకు సూచించారు. నీలూరి నారాయణ స్వామి భార్య జయంతి మాట్లాడుతూ కుటుంబ పెద్ద మరణించడంతో ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న మమల్ని గుర్తుపెట్టుకొని మరీ మాకు ఇంత పెద్ద సహాయాన్నిఅందించడానికి కృషిచేసిన పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అలాగే జనసేన పార్టీకి జిల్లా నాయకులకు మండల నాయకులకు జీవితాంతం రుణపడి ఉంటానని కన్నీటిపర్యంతమైయ్యారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీ కుటుంబానికి అండగా ఉంటారని, జిల్లా నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతీయ వీర మహిళా పసుపులేటి పద్మావతి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆరు మండలాల అధ్యక్షులు, నార్పల మండల ముఖ్య నాయకులు తుపాకుల భాస్కర్, విశ్వనాధ్ రెడ్డి, నారాయణ స్వామి, వీరమహిళా తేజలక్ష్మి, కుళ్లాయప్ప, పృధ్వి, గిరీష్, రామయ్య, పవన్ కళ్యాణ్, లోకేష్, మహేష్, అశ్వర్థ రెడ్డి, రాజు, భాను, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.



ఎడిటోరియల్

# విదేశీ విద్య... అదొక మిథ్య!

- నీరుగారుతున్న 'జగనన్న విదేశీ విద్యా దీవెన'
- లబ్ధిదారుల సంఖ్యను కుదించే యత్నం
- అమలు సాధ్యం కాని నిబంధనలు
- కావాలని భ్రష్టు పట్టిస్తున్న వైఖరి
- నిజాలు అంటే ఏమిటి?
- ఫుల్ పేజీ ప్రకటనలా... కాదు!
- నేతల ప్రగల్భాలా... కాదు!
- ఊదరగొట్టే ప్రచారమా... కానేకాదు!

కేవలం... గణాంకాలు!.. అంటే... నిగ్గు తీసే అంకెలు! వైకాపా హయాంలో విదేశీ విద్యా పథకం ఎలా భ్రష్టు పట్టిందో ఈ గణాంకాలే చెబుతాయి! అంతక్రితం పరిస్థితి కి... ఇప్పటి అధోగతికి ఆ అంకెలే ప్రత్యక్ష సాక్ష్యాలు! ఇప్పుడు ఆ అంకెలు చెప్పే నిజాలేంటో చూద్దాం... 2019 వరకు విదేశీ విద్యా పథకం కింద సాయం అందుకున్న విద్యార్థుల సంఖ్య 4923 మంది. 2019 నుంచి ఇంత వరకు ఇదే పథకం కింద సాయం అందుకున్న విద్యార్థుల సంఖ్య 213 మంది. ఎక్కడ 4923 మంది? ఎక్కడ 213 మంది? ఈ అంకెలు చాలు... ఈ పథకం ఎలా నీరుగారు తోందో చెప్పడానికి! ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, కాపు సామాజిక వర్గాల విద్యార్థులు విదేశాల్లో చదువుకోడానికి ఉద్దేశించిన పథకమే విదేశీ విద్యా పథకం. దీన్ని దాదాపు దశాబ్ద కాలంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. విదేశా ల్లో చదువుకోవాలనుకునే ఎందరో పేద విద్యార్థులు ఈ పథకం వల్ల తమ కలలను సాకారం చేసుకున్నారు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకుని మంచి ఉద్యోగాలను పొంది, తమ జీవితాలను తీర్చిదిద్దుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం కొలువుదీరింది. పాత ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలతో పాటు దీన్ని కూడా అటకెక్కించింది. "విదేశీ విద్యా పథకం వల్ల పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. మేం దీన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తాం" అంటూ వైకాపా ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ఏదైనా పథకాన్ని మరింత మెరుగుపరిచి మరింత మందికి న్యాయం చేస్తామంటే సంతోషించని వారెవరు? అలాగే బడుగు కుటుంబాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ మాటలు విని ఎంతో సంబర పడ్డారు. కానీ ఏం జరిగింది? దాదాపు మూడేళ్ల పాటు ఈ పథకం ఊసే ఎత్తలేదు వైకాపా ప్రభుత్వం. ఆఖరికి ఆదరా బాదరాగా ఈ పథకానికి 'జగనన్న విదేశీ విద్య'గా పేరు ప్రకటించారు. పేరేదైతేనేం? ప్రయోజనం నెరవేరాలి కానీ... మరి నెరవేరిందా? లేదు! కారణం... ఈ పథకం అమలుకు కొత్తగా ఏర్పాటు చేసిన నిబంధనలే. అమలు సాధ్యం కాని నిబంధనలతో ఈ పథకానికి మంగళం పాడడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ పథకం మీద ఆశలు పెట్టుకున్న విద్యార్థులు కొత్త నిబంధనల్లో ఉన్న అసంబద్ధతను వివరించి వేడుకుంటున్నా అటు అధికారులు కానీ, ఇటు అమాత్యులు కానీ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. దాంతో ఉద్దేశపూర్వకంగానే ఇలా జరుగుతోందనే అసంతృప్తి సంబంధిత వర్గాల్లో స్పష్టంగా వ్యక్తమవుతోంది.

**పూర్వాపరాలివీ...**

విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో చదువుకునే అవకాశాలు ఒకప్పటి కంటే ఇప్పుడు బాగా అందుబాటులోకి వచ్చాయన్న విషయం తెలిసిందే. విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయిలో ఉండడం, చదువు పూర్తి కాగానే విదేశాల్లోనే ఉద్యోగం వచ్చే అవకాశం ఉండడంతో దేశ వ్యాప్తంగానే కాదు, తెలుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది విద్యార్థులను, తల్లిదండ్రులను విపరీతంగా ఆకర్షిస్తోంది. సంపన్నుల పిల్లలు, అత్యున్నత ప్రతిభ కనబరుస్తూ స్కాలర్‌షిప్పులు సాధించే విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశాలు అందిపుచ్చుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటున్న నేపథ్యంలో సామాజికంగా వెనుక బడిన వారిని కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విదేశీ విద్యా పథకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లోనే మొదలైంది. మొదట్లో ఈ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మాత్రమే అమలు చేసినా తర్వాత దీన్ని బీసీ, ఈబీసీ, కాపు తదితర సామాజిక వర్గాలకు సైతం విస్తరించారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఇది అమలు జరుగుతోంది.

**ఇప్పుడు మళ్లీ అంకెల దగ్గరకి వద్దాం...**

2019 వరకు ఈ పథకం కింద మొత్తం 4923 మంది పేద విద్యార్థులు ప్రయోజనం పొందారని గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో 1926 మంది బీసీలు, 783 మంది ఈబీసీలు, 1196 మంది కాపులు, 491 మంది ఎస్సీఎస్టీలు, 527 మంది మైనార్టీలు ఉన్నారు. వీళ్లంతా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మన్, న్యూజిలాండ్, స్వీడన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, డెన్మార్క్, రష్యా, ఫిలిప్పీన్స్, కజకస్థాన్, చైనా తదితర దేశాల విశ్వవిద్యాలయాల్లో ఎమ్.ఎస్., ఎమ్బీబీఎస్, పీహెచ్‌డీ, పీజీ లాంటి రకరకాల కోర్సులు అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాలకు చెందిన వందలాది విద్యార్థుల జీవితాలనే సమూలంగా మార్చేసే ఈ పథకానికి ఇప్పుడు అర్థం లేని నిబంధనలతో తూట్లు పొడుస్తోంది వైకాపా ప్రభుత్వం. ఇక వైకాపా వచ్చిన దగ్గర నుంచి ఈ పథకం కింద 35 మంది బీసీలు, 67 మంది ఈబీసీలు, 46 మంది కాపులు, 30 మంది ఎస్సీలు, 35 మంది మైనార్టీలు కలిపి మొత్తం 213 మంది మాత్రమే లబ్ధి పొందారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక్క ఎస్టీ విద్యార్థి కూడా లబ్ధి పొందిన వారిలో లేకపోవడం అత్యంత దారుణం. అంకెలు ఇలా చెబుతుండగా తాజాగా ప్రభుత్వం ఈ పథకం గురించి పత్రికల్లో ప్రకటించిన ఫుల్ పేజీ ప్రకటనలు, ఇతర సాధనాల ద్వారా దాదాపు రూ.2 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రచారం చేసుకుంది. ఈ పథకం కింద రూ. 19.95 కోట్ల ప్రయోజనాన్ని అందించామని ప్రగల్భాలు చెబుతోంది. లబ్ధిదారులు తగ్గిపోయారంటేనే... పథకం ఉద్దేశం ఎలా నీరుగారిపోతోందో తెలుస్తూనే ఉంది. మరి నమ్మాల్సింది, అంకెలనే కదా!

**పేరు మార్చి... నీరుగార్చి...**


"వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులందరూ విదేశాల్లో చదువుకునేందుకు గత ప్రభుత్వాల కంటే అధికంగా సాయం అందిస్తాం. వాళ్ల చదువుకయ్యే మొత్తం ఫీజులను చెల్లిస్తాం..." - ఇదీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక విదేశీ విద్యా పథకం పేరు మారుస్తూ ముఖ్యమంత్రి జగన్ పలికిన చిలక పలుకులు. అయితే జరుగుతున్నదేమిటి? ఈ పథకం అమలు తీరును నిశితంగా పరిశీలిస్తే అర్థం పర్థం లేని అనేక కొత్త నిబంధనల రూపంలో లబ్ధిదారుల సంఖ్యను బాగా కుదించే ప్రయత్నమే కనిపిస్తోంది. ఆ నిబంధనలేంటో, ఆ మతలబులేంటో చూద్దాం. ప్రపంచంలోని అనేక దేశాల్లో అనేక విశ్వవిద్యాలయాలు ఉంటాయి. ఇవన్నీ వేటికవే గొప్పవిగా ప్రచారం చేసుకుంటూ విద్యార్థులను ఆకట్టుకోడానికి ప్రయత్నిస్తుంటాయి. అయితే ఆయా విద్యాసంస్థల్లో బోధన ప్రమాణాలు, సౌకర్యాలు, విద్యకు సంబంధించిన లైబ్రరీ, లేబరేటరీ, ఫ్యాకల్టీ, ఇతర వసతులులాంటి అనేక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి ఆ వివరాల ప్రకారం దేశదేశాల్లో ఉండే విశ్వవిద్యాలయాలకు ర్యాంకులను కేటాయించే సంస్థ ఒకటుంది. అదే ఆంగ్ల అక్షరాలు సూచించే "క్యూ ఎస్" సంస్థ. 'క్వాక్వరెల్లీ సైమండ్స్' అనే ఈ బ్రిటిష్ సంస్థను 1990లో నంజియో క్వాక్వరెల్లి అనే విద్యావేత్త స్థాపించాడు. ప్రపంచ విద్యా ప్రమాణాలకు సంబంధించిన అనేక సేవలు, సమాచారాన్ని అందించే ఈ సంస్థ వరల్డ్ యూనివర్శిటీలకు ర్యాంకింగ్ ఇవ్వడాన్ని 2004లో ప్రారంభించింది. 'క్యూఎస్' ర్యాంకింగ్స్ అని పిలిచే దీన్నే ప్రపంచమంతా ప్రామాణికంగా తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం క్యూఎస్ ర్యాంకుల్లో మొదటి 200 యూనివర్శిటీల్లో చేరే వారికే విదేశీ విద్యా పథకాన్ని అమలు పరుస్తామనే నిబంధనను తీసుకొచ్చింది. అలా 1 నుంచి 100 ర్యాంకుల్లోని వర్శిటీల్లో చేరేవారికే పూర్తి ఫీజు చెల్లిస్తామని, 101 నుంచి 200 ర్యాంకుల వాటిలో ప్రవేశాలు పొందే వారికి రూ. 50 లక్షలు కానీ, ఫీజులో సగం కానీ ఏది తక్కువైతే దాన్ని ఇస్తామనే మెలిక పెట్టింది. ఆ నిబంధన కారణంగా చాలా మంది పేదవారికి ఈ పథకం వర్తించని పరిస్థితి నెలకొంది. ఎందుకంటే గత పదేళ్లుగా విదేశాలకు వెళ్లిన విద్యార్థులను పరిశీలిస్తే ప్రభుత్వం ప్రకటించిన వర్శిటీల్లో ఏపీ వారు చేరేవి కేవలం 24 లోపే ఉన్నాయి. మొదటి 50 విశ్వవిద్యాలయాల్లో న్యూయార్క్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ సిడ్నీ, యూనివర్శిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా మినహా మిగతా వాటిలో చేరుతున్న ఆంధ్రా విద్యార్థులు చాలా అరుదుగా ఉన్నారు. ఓ ప్రముఖ విదేశీ విద్యా కన్సల్టెంట్ సంస్థ మొత్తం వెయ్యి మంది విద్యార్థులను పంపిస్తే వారిలో జగన్ ప్రభుత్వం సూచించిన 200 వర్శిటీల్లో ప్రవేశాలు పొందిన వారు కేవలం 15 మందే ఉన్నారు.

అలాగే దేశ వ్యాప్తంగా కన్సల్టెన్సీ లు కలిగిన ఓ సంస్థ గతేడాది 3 వేల మందిని పంపితే, వీరిలో ఏపీ నుంచి ఒకే ఒకరు యూనివర్శిటీ ఆఫ్ సిడ్నీలో చేరారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఎంత మంది పేదవారికి 'విద్యా దీవెన' అందుతుందన్నది ప్రశ్నార్థకమే. కేంద్ర సామాజిక న్యాయ శాఖ కూడా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్యను అందించడానికి ఒక పథకాన్ని అమలు చేస్తోంది. ఆ శాఖ నిబంధనల ప్రకారం సాయం పొందాలనుకునే విద్యార్థులు క్యూఎస్ ర్యాంకింగ్ 500 వరకు ఉన్న ఏ విశ్వ విద్యాలయంలోనైనా చేరవచ్చు. కేంద్ర శాఖకే లేని పట్టింపును జగన్ ప్రభుత్వం నిబంధనగా పెట్టడం ఏమిటని చాలా మంది వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటే...పైకి ప్రమాణాల పేరు పెట్టి ఈ పథకం కింద లబ్ధి పొందగలిగే విద్యార్థుల సంఖ్యను గణనీయంగా తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వం కుయత్నంగా కనిపిస్తోందని అనేక మంది విద్యావేత్తలు సైతం విమర్శిస్తున్నారు. ఇలాంటి అర్థం పర్థం లేని నిబంధనలతో ఈ పథకం ఇప్పటికే నీరుగారిపోయిందనేది రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులు, తల్లిదండ్రుల ఆవేదన.

లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా తగ్గించేసి, ఈ పథకం గురించి ఎంత ఘనంగా ప్రచారం చేసుకుంటే మాత్రం ఒరిగేముంటుంది? కానీ ఆ సంగతి ప్రచార పటాటోపంతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్న జగన్ ప్రభుత్వానికి మాత్రం ఏమీ పట్టదు. ఎందుకంటే... దానికి కావలసింది ప్రజా ప్రయోజనం కాదు. ప్రజలను మభ్యపెట్టడమే!



# గ్లోబల్ ఎన్నారై జనసేన వింగ్ ఆధ్వర్యంలో కందుల దుర్గేష్‌తో జూమ్ కాల్ సమావేశం




**అమరావతి (జనస్వరం) :** విద్యార్థి దశలో నుండే యువ నాయకుడిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్సీగా పని చేశారు. ప్రస్తుత రాజకీయ నాయకులలో మంచి విలువలతో, నీతివంతమైన నాయకుడిగా తూర్పు గోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్ ఎదిగారు. ఆయన మాట్లాడుతూ విధాన పరమైన రాజకీయాలు, నీతివంతమైన రాజకీయం పవన్ కళ్యాణ్ చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ మేము క్షేత్ర స్థాయిలో పని చేస్తుంటే, జనసేన ఎన్నారై జనసైనికులు కూడా అదే స్థాయిలో పార్టీ కోసం ఆర్థిక సాయం, మోరల్ సపోర్ట్ అందిస్తున్నారని తెలియజేశారు. 4 సంవత్సరాల కాలంలో జగన్ రెడ్డి ప్రభుత్వ పాలన విచ్చిన్నమై, నియంతృత్వ పాలన సాగడం వలన ఆ పార్టీ పతనం తెచ్చుకుందన్నారు. త్వరలో ప్రజల చేతిలో వైసీపీ పతనమవుతుందన్నారు. గతంలో ఉన్న జనసేనపార్టీ, ఇపుడు ఉన్న జనసేనపార్టీ కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ చాలా పుంజుకొందని తెలియజేశారు. జనసేనపార్టీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని, కౌలు రైతు భరోసా, జనవాణి కార్యక్రమాల ద్వారా జనసేన ప్రజలలో నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు గతంలో బాగా జరిగిందన్నారు. ఈ సంవత్సరం మరింత ఎక్కువ నమోదు అయ్యే ఛాన్స్ ఉందన్నారు. గత సంవత్సరం బాధితులు ప్రమాద భీమా 6 కోట్ల వరకూ అందుకున్నారని, ఇతర పార్టీలలో క్రియాశీలక సభ్యత్వం లేదని, ఇటువంటి కార్యక్రమం పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం అందించడం గొప్ప పరిణామమన్నారు. వైసీపీకి ప్రజాధారణ తగ్గుతోందని ఈ మధ్య సర్వేలు కూడా తెలియజేస్తున్నాయన్నారు. ఎన్నికలు ముందస్తుగా వచ్చినా, ఎపుడూ వచ్చినా జనసేన పార్టీ ఎన్నికలలో పోరాటడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇపుడు మనకు సమయం ఉంది. కష్టపడదాం. ఇప్పటివరకు జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేసామని తెలిపారు. బూత్ లెవల్ కమిటీలు త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో కూడా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో జగన్ పాదయాత్ర, వాళ్ళ నాన్న సానుభూతి వల్ల అధికారం పొందారని తెలిపారు. ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని తెలిపారు. ప్రజలు వైసీపీ పార్టీని చీదరించుకుంటున్నారు. మనం టీడీపీ పార్టీ కంటే ఎక్కువ శాతం పోరాటపటిమని చూపిస్తున్నామన్నారు. బలమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామన్నారు. ఏప్రిల్ నుండి జనసేనపార్టీ మరింత వ్యూహాలను అందిపుచ్చుకుని క్షేత్రస్థాయిలో మరింత బలపడనుందని తెలియజేశారు. యువత వింగ్, మహిళా వింగ్ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ నుండి అమలులోకి వస్తాయని తెలిపారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వర్క్ జరుగుతోందన్నారు. పొత్తులు అనేవి జనసేన అధ్యక్షుల నిర్ణయం. మనమెవరూ వాటి గురించి ఆలోచించకూడదని తెలిపారు. అధ్యక్షులు నిర్ణయించిన నిర్ణయాన్ని శిరోద్యారంగా భావిద్దామన్నారు. వివిధ నియోజకవర్గ ఎన్నారై జనసైనికులు, వీరమహిళలు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు.

## జనసైనికుడికి బ్రైయిన్ ట్యూమర్

**- ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడిన "గ్లోబల్ ఎన్ఆర్ఐ జనసేన వింగ్" టీం**



**అమరావతి (జనస్వరం) :** జనసైనికుడు లంకె సతీష్ గత కొన్ని రోజులుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో క్రుంగ దీస్తున్న లంకె సతీష్ ఈ వ్యాధితో బాధపడటం మరింత మనోవేదనకు గురయ్యాడు. కుటుంబ సభ్యుల సహకారంతో చికిత్సలు చేయించుకున్నా నయం కాలేదు. ఆపరేషన్ చేస్తే కానీ నయం కాదని వైద్యులు తెలియజేశారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న స్థానిక జనసేన నాయకులు గ్లోబల్ ఎన్ఆర్ఐ జనసేన వింగ్ - చంటికి తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి లంకె సతీష్‌కు ఆపరేషన్ ఏర్పాట్లు చేయించారు. అందుకు గ్లోబల్ ఎన్ఆర్ఐ జనసేన వింగ్ టీం రూ.7 లక్షల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఇపుడు లంకె సతీష్ ఆరోగ్యంగా ఉన్నారు. లంకె సతీష్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన చంటికి, వారి టీంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయాన్ని తెలుసు కున్న స్థానిక ప్రజలు గ్లోబల్ ఎన్ఆర్ఐ జనసేన వింగ్ ను అభినందిస్తున్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి అండగా జనసేన నాయకులు

**ఆమదాలవలస, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గం, సింగన్నపాలెం గ్రామంలో కొల్ల. లింగం నాయుడు పూరిల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమై దాదాపుగా 3లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు కొల్ల.జయరాం, స్థానిక ఎంపీటీసీ సిక్కోలు.విక్రమ్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితులుకు అండగా ఆర్థికంగా జనసేన ఉంటుందని భరోసా ఇచ్చి ప్రభుత్వం అధికారులు కూడా తక్షణ సాయం చేయాలని జనసేన పార్టీ తరుపున విన్నవించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిల్లాన.నరేష్, తులగాపు.మౌళి, రుద్ర దీప్, సాయి, కిరణ్, గ్రామ జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# సీతానగరం పిడబ్ల్యుడి బోట్ యార్డ్ ని పరిశీలించిన జనసేన నాయకులు

**- బోట్ యార్డుని వైసిపి కార్యాలయానికి ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించిన మంగళగిరి జనసేన నాయకులు**

**మంగళగిరి, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గం నాయకులు తాడేపల్లి సీతానగరం నిరుపయోగంగా ఉన్న బోట్ యార్డుని పరిశీలించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ పీడబ్ల్యూడీ బోట్ యార్డ్‌లో ఎన్నో విలువైన పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని, బోట్ యార్డు స్థలం దాదాపు 10 ఎకరాలు ఉందని, ఈ స్థలాన్ని ఐఐటీ కాలేజి లేదా హస్పిటల్ నిర్మించేలా, చిన్నజీయర్ స్వామి ఆశ్రమం సమీపంలో ఉన్న ఈ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక ఉద్యానవనం గానో, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ స్థలాన్ని రూపుదిద్దాలని ప్రస్తుత ప్రభుత్వం వారు చర్యలు తీసుకోవాలని, బోటుయార్డు స్థలము పరిశీలిస్తుండగా స్థానికులు మాతో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో వైసీపీ కార్యాలయంగా మారుస్తారని ఈ మధ్యన కలెక్టర్ కూడా వచ్చి పరిశీలించారని మాకు చెప్పడం జరిగిందన్నారు. వైసిపి కార్యాలయ నిర్మాణానికి బోట్ యార్డు స్థలాన్ని ఉపయేగిస్తే సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లి కచ్చితంగా అడ్డుకుని తీరతామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన



పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జనసేనపార్టీ అధికారంలోకి రాగానే మంగళగిరి నియోజకవర్గంలో నిరపయోగంగా పడియున్న బోట్ యార్డును అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంటీఎంసీ అధ్యక్షులు మునగ పాటి వెంకట మారుతీరావు, రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు తంబి, సీనియర్ నాయకులు నారాయణ, తాడేపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నిరంజన్, మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ సభ్యులు మేకల చంద్రశేఖర్, పెనుమాక గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

### ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల జీతాల వెతలు

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ తీరుపై గవర్నర్ కలిసి తమ ఆవేదనని వ్యక్తం చేసుకోవడం ఇదే మొదటి సారి. కొన్ని నెలలుగా తమకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్న విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఫిర్యాదు చేయటం ఈ ప్రభుత్వ సమర్థతకు తార్కాణం, మాటలు ప్రచారాలు తప్ప పని తీరులో అట్టడగు స్థాయి లో కనీసం జీతాలు, పింఛన్‌లు, పొదుపు రుణాల చెల్లింపులో తీవ్రమైన జాప్యం చేస్తూ ఉద్యోగులను ఆర్థికపరమైన ఇబ్బందులకు గురిచేస్తూ వుంది ఈ ప్రభుత్వం. ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు ఇంకా ఎన్నో విషయాలను గవర్నర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు పెన్షన్ దారులకు అత్యవసర ప్రతిపాదికతన రాజ్యాంగం మనకు ఇచ్చిన "ఆర్టికల్ 309" అమలులోకి తెచ్చి తమను ఆదుకోవాలని కోరుతూ, ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్, పింఛనుదారులకు ప్రతి 6 నెలలకు ఒకసారి డియర్‌నెస్ రిలీఫ్ వంటి ఆర్థిక ప్రయోజనాలు కూడా చెల్లించట్లేదని, జూలై 1వ తేది 2018 నుండి డియర్‌నెస్ అలవెన్స్/డియర్‌నెస్ రిలీఫ్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి, వేతన సవరణల ద్వారా వచ్చిన వేతన ప్రయోజనాలు కూడా చెల్లించలేదని, పదవీ విరమణ సమయంలో చెల్లించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని, కొత్త పెన్షన్ స్కీమ్ ద్వారా ఉద్యోగుల నుండి మినహాయించబడిన విరాళాలు డిపాజిట్ చేయట్లేదు, ప్రభుత్వం నుండి రావాల్సిన వాటా కూడా మార్చి 2022 నుండి పీఆర్ఏఎన్ ఖాతాలలో జమ చేయబడ లేదని, ప్రభుత్వ ఉద్యోగుల భవిష్య నిధి (జీపీఎఫ్ (ఖాతాల నుండి వారి సమ్మతి లేకుండా వారి జీపీఎఫ్ ఖాతాల నుండి మొత్తం రూ.413.73 కోట్ల ఉపసంహరణలు 68,020 మంది ఉద్యోగులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, కారణాలను చెప్పకుండా ఈ అనధికార, చట్టవిరుద్ధమైన చర్యను 2 సంవత్సరాలు గా అంటే 2021, 2022 ప్రభుత్వ ఖజానాకు తరలించంచటం "కంచే చేను ని మేసేసినట్లు' ప్రభుత్వ దోపిడీకి, మోసానికి ఉద్యోగులు బలయ్యారని, ఉపసంహరించుకున్న రూ.413.73 కోట్ల రూపాయల మొత్తాన్ని ఇప్పటి వరకు ఉద్యోగుల ఖాతాలలో జమ చేయని దివాలా కోరు ప్రభుత్వం అని, వివిధ శాఖల ఉద్యోగులు, పెన్షనర్ల క్లెయిమ్‌ల చెల్లింపులు దాదాపు రూ.10,000 కోట్ల నుండి రూ.12,000 కోట్ల బకాయిలు పేరుకుపోయి వున్నాయని ఎన్నిసార్లు మంజూరు పత్రాలు దాఖలు చేసినా ఫైనాన్స్, ట్రెజరీ, సీఎఫ్ఎంఎస్ విభాగాల అధికారులు ఆర్టీఐ చట్టం కింద కూడా ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదంటే ఈ ప్రభుత్వం తప్పులను కప్పిపుచ్చడానికి వివిధ శాఖలు తమ వంతు సహకారం అందిస్తున్నట్లే. ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాల నుండి ఖజానాకు తరలించిన అధికారులపై చర్యలూ లేవు, అధికారులు ప్రభుత్వ అవినీతికి కొమ్ము కాస్తున్నట్లే అని గవర్నర్‌కి తెలియజేసారంటే ఎన్ని సార్లు ప్రభుత్వాధికారులను కలిసే ప్రయత్నం చేసినా అధికారులు, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం లేదని ఇదిలాగే కొనసాగితే, ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఏప్రిల్ నుంచి ఆందోళనను ఉధృతం చేయాలని ఏపీజీఈఏ నిర్ణయం తీసుకున్నారు, ఉద్యోగ సంఘాల నాయకులు తమ డిమాండ్లు న్యాయమైనవని, ప్రతినెలా 1వ తేదీన జీతాలు, పింఛన్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి, మాట తప్పిన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులే గుణపాఠం నేర్పుతారు. ఏటా జనవరి ఒకటో తారీఖున భారీ ఎత్తులో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన మన ముఖ్యమంత్రి గారు ,ఏదో మొక్కుబడికి అరకొర పోస్టులు విడుదల చేసి జాబ్ క్యాలెండర్ అని నమ్మపలుకుతున్నారు. ఉన్న 60 వేల మంది ప్రభుత్వాలకు సరైన జీతాలు ఇవ్వలేక, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టి, అమ్మ ఒడి అని, విద్యా దీవెనలనీ తాయిలాలు ప్రకటించే ముఖ్యమంత్రి అటు ఉద్యోగాలు ఇవ్వక, ఇటు జీతాలు ఇవ్వలేక రాష్ట్రాన్ని అగమ్య గోచరంగా తయారు చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి మేల్కొని ఉద్యోగుల జీతాల పట్ల, చెల్లించవలసిన బకాయిలు, భవిష్య నిధి నుండి తరలించిన వందల కోట్ల రూపాయలను, తగు శ్రద్ధ వహించి సరైన సమయానికి చెల్లింపు చేస్తే అప్రతిష్ట పాలు కాకుండా ఉంటారు. లేదా అసమర్థ పాలకుడిగా చరిత్రలో నిలిచిపోతారు.

- నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

## మనది జనసేన కుటుంబం అని గర్వంగా చెప్పుకొందాం

ఉంది. ప్రతి ఒక్కరికీ మాకు జనసేన కుటుంబం అండగా ఉందని భరోసా నింపేలా ఈ కార్యక్రమం ముందుగా సాగాలి. బీమాకు అవసరమైన డాక్యుమెంట్స్ తీసుకోవడంతో పాటు క్రియాశీలక సభ్యులకు ఐడీ కార్డులు, అధ్యక్షుల వారి మనోగతం పుస్తకం, బుక్ లెట్డిజిటల్ బీమా పత్రం అందిస్తున్నాం. గతంలో మాన్యువల్‌లో చేసే నమోదు ప్రక్రియ పూర్తిగా డిజిటలైజ్ చేశాం. సహ నం, ఓర్పుతో కార్యక్రమం విజయవంతం అయ్యేలా పని చేయాలి" అని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ కోశాధికారి ఎ.వి. రత్నం, పార్టీ అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్, ఐటీ విభా గం చైర్మన్ మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ 'జనసేన'

రూ.50 వేలు మెడికల్ రియంబర్సుమెంటు చెక్కులను అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన క్రియాశీలక కార్యకర్త భూక్యా సతీష్ నాయక్‌కు రూ.45,190లు, కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన క్రియాశీలక కార్యకర్త దాడి అనీల్ కుమార్‌లకు రూ. 41,999లు చొప్పున మెడికల్ రియంబర్సు మెంటు చెక్కులు అందజేశారు.

**మీ కుటుంబానికి అండగా ఉంటాం**

జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను మొదటి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్తున్న కర్నూలు జిల్లాకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త సయ్యద్ వలి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆటో డ్రైవర్‌గా కుటుంబాన్ని పోషించుకునే వలి మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర వేదనకు గురి చేసింది. ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పీఏసీ సభ్యులు నాగబాబు చేతుల మీదుగా వలి భార్య సయ్యద్ బీజాన్ బీకి అందజేశారు. పార్టీ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నేతలు రేఖ గౌడ్, రాధారం రాజలింగం, లక్ష్మణ్ గౌడ్రీ సతీప్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



**శింగరాయకొండ, (జనస్వరం)** : మండలంలోని శింగరాయకొండ పంచాయతీలో బుంగ బావి కాలనీలో ఉన్నట్టు వంటి యార్లగడ్డ బాజీ యువకుడు గతంలో కరెంట్ పోల్ మీద నుండి కింద పడి వెన్ను ఎముక దెబ్బతిన్న సంగతి అందరికీ తెలిసిందే అతను మన జనసేనపార్టీని ఆర్థిక సహకారం కోరారు. ఇందుకు సంబంధించిన మన జనసేన నాయకులు, కార్యకర్తలు యార్లగడ్డ బాజీకి వారు నిత్యావసర సరుకుల అందించారు. ఇందులో పాల్గొన్న జనసేన నాయకులు రాణా, ఆంజనేయులు, కళ్యాణ్, రాజేంద్ర సాయి, వినయ్, కుమా ర్, మహేష్, శీలం సాయి, నాగార్జున, సుభాని, నిఖిల్, ప్రవీణ్, అవినాష్, జన సైనికులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు

శ్రీకాళహస్తి (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని కొండ మిట్ట కాలనీలో ఇంటింటికీ పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరించడం జరిగింది, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు గోపి, జిల్లా కార్యదర్శి పద్మజ, ఐటీ కోఆర్డినేటర్ శివ కుమార్, వీర మహిళలు పుష్ప, జ్ఞాన ప్రసూనాంభ, నాయకులు రవి కుమార్ రెడ్డి, నితీష్ కుమార్, గిరీష్ జనసైనికులు బాలు, హేమంత్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి గుడివాడ అమర్నాథ్ భూదందా.. బట్టబయలు చేసిన జనసేనపార్టీ..

**- 609 ఎకరాలు దోచేసిన శ్రీ అమర్నాథ్**

**- విస్సన్నపేట క్షేత్ర స్థాయి పరిశీలనలో వెలుగు చూసిన నిజాలు**




**విశాఖపట్నం (జనస్వరం)** : కొండల్ని మాయం చేసేశారు.. గుట్టల్ని మింగేశారు.. అందినకాడికి ఆక్రమించేశారు.. అడితే బుకాయిస్తున్నారు.. మంత్రి అమర్నాథ్ భూ దందాపై జనసేన పార్టీ క్షేత్ర స్థాయి పరిశీలనలో వెలుగు చూసిన నిజాలు ఇవి. మంత్రి 600 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేశారు.. మా దగ్గర ఆధారాలు ఉన్నాయి.. మీ భూ దోపిడి బయటపెడతామంటూ జనసేన పార్టీ విశాఖ జిల్లా నాయకులు విసిరిన సవాలును మంత్రి అమర్నాథ్ స్వీకరించడానికి సిద్ధమని ప్రగల్భాలు పలికారు.. సవాళ్లు.. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అనకాపల్లి నియోజకవర్గం పరిధిలోని విస్సన్నపేట గ్రామానికి వెళ్లారు. ఛలో విస్సన్నపేట పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనసేన శ్రేణుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. అంతా విస్సన్నపేట చేరుకుని మంత్రి ఆక్రమించిన అక్షరాలా 609 ఎకరాల భూమిని పరిశీలించారు. అక్కడ పరిస్థితులు చూసి ఆశ్చర్యచకితులయ్యారు. అధికార పార్టీ, మంత్రి అండదండలో అడ్డదిడ్డంగా అక్కడ చోటు చేసుకున్న పర్యావరణ విధ్వంసాన్ని వీడియోలు, ఫోటోల లో బంధించారు. వందల ఎకరాల్లో ఉన్న కొండల్ని మంత్రి కనుసనల్లో మింగేసిన వైనం జనసేన నేతలు నోరెళ్లబెట్టేలా చేసింది. ఓ మంత్రి కనుసనల్లో ఈ స్థాయిలో సాగుతున్న భూదందా ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని ఈ సందర్భంగా పార్టీ నేతలు దుయ్యబట్టారు. ఈ భూదందా దాకి కొండ మీద నిర్మిం చిన గెస్ట్ హౌస్, హెలీప్యాడ్ హైలెట్స్‌గా నిలిచాయి. వీటిని పరిశీలించిన జనసేన నేతలు వైసీపీ దోపిడికి పరాకాష్టగా అభివర్ణించారు. ఆక్రమణకు గురైన కాలువలు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా పరిశీలించారు. బలంవంతంగా భూములు లాక్కున్న బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్య దర్శులు టి.శివశంకర్, బొలిశెట్టి సత్య, పీఏసీ సభ్యు లు కోన తాతారావు, అధికార ప్రతినిధులు సుంద రపు విజయ్ కుమార్, పరుచూరి భాస్కరరావు, పార్టీ నాయకులు గడసాల అప్పారావు, పీవీఎస్ఎన్ రాజు, వంపూరి గంగులయ్య, సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్ మరియు జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

**ఉరవకొండ (జనస్వరం)** : ఉరవకొండ నియోజక వర్గంలో క్రియ శీలాక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ప్రవేశ పెట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేసుకొని చేసుకున్న ప్రతి కార్యకర్తకి భరోసా కల్పించడానికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5లక్షల భీమా చెక్కు, ప్రమాదంలో గాయపడితే 50 వేలు హాస్పిటల్ ఖర్చులు పార్టీ నుంచి సహాయం చేసేలా చూస్తారని తెలియచేశారు. క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఫిబ్రవరి 10 నుంచి 28 వ తేదీ వరకు ఉంటుందని సభ్యత్వం కావలసిన వారు జనసేన పార్టీ ఉరవకొండ నందు సంప్రదించలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు అధ్యక్షులు కేశవ్, విదపనకల్ మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్ప మండల్ అధ్యక్షులు సుధీర్, జనసేన నాయకులు రాజేష్, హరిశంకర్ నాయక్, తిలక్, సురేష్, గోపి, నారాయణ, తిప్పయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వం నాడు-నేడు పేరుతో చేసిన నాసిరకమైన పనులకు ఫలితం

**డా. సందీప్ పంచకర్ల**



**భీమిలి (జనస్వరం)** : భీమిలి నియోజకవర్గం అర్చకునిపాలెం ప్రైమరీ స్కూల్ స్లాబ్ పెచ్చులు ఊడిపడి తీవ్ర గాయాలుపాలైన పాప వేద శ్రీ కుటుంబాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల కలిసి పారామర్శించడం జరిగింది. పాపకు ఆరోగ్యకరమైన ఆహారం, మందులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ నాయకులు బి వి కృష్ణయ్య, శ్రీను బాబు, పద్మనాభం మండల నాయకులు సారధి, శివ కుమార్, సాయి, నారాయణ రావు, జనసైనికులు పాల్గొన్నారు.

# సమస్యలతో విసిగిపోయిన లక్ష్మమ్మ చెరువు గట్టు ప్రజలు


**- జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు**

**ఏలూరు, (జనస్వరం)** : నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ లక్ష్మమ్మ చెరువుగట్టు ప్రాంతంలో ప్రజలు త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వైసిపి నగర పాలకులకు, డివిజన్ నాయకులకు, నగర పాలక సంస్థ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడు కు డివిజన్ ప్రజలు విన్నవించారు. జనసేన పోరుబాటులో భాగంగా శుక్రవారం 18వ డివిజన్ లక్ష్మమ్మ చెరువుగట్టు ప్రాంతంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ 18వ డివిజన్ లో డ్రైనేజీ సౌకర్యం లేదని, త్రాగునీరు కుళాయిలు భూగర్భంలో పాటుకు పోయాయని, మరికొన్ని చోట్ల త్రాగునీరు కొళాయిలు త్రాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, డ్రైనేజీలలో మురుగు తీయకపోవడంతో,పారక ములుగు పేరుకుపోయి పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడి, దుర్గన్నంతో దోమలు విజృంభించి అనారోగ్య సమస్యలతో ఆస్పత్రులపాలవుతు న్నామని డివిజన్ ప్రజలు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కు తమ సమస్యలను ఏకరూపెట్టారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు 18వ డివిజన్ లక్ష్మమ్మ చెరువు గట్టు ప్రాంత ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాట్లాడుతూ జనసేన లక్ష్మమ్మ చెరువుగట్టు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా నగర పాలక సంస్థ పాలకులను, హెల్త్ విభాగంఅధికారులను హెచ్చరించారు. లక్ష్మ మ్మ చెరువుగట్టు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించిన పక్షంలో 18వ డివి జన్ వైసిపి నాయకులను త్వరలోనే డివిజన్ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఏలూరు నగర



పాలకులు, నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారుల నిర్లక్ష్యంతో డివిజన్ ప్రజలు విసిగిపోయారని, ఎన్నిసార్లు నగర పాలకులకు, నగరపాలక సంస్థ మేయర్, కమిషనర్‌కు, డివిజన్ కార్పొరేటర్ కువిన్నవించినా ఈ డివిజన్ సమస్యలపై కన్నెత్తి చూడడం లేదని 18వ డివిజన్ ప్రజలు ఆరోపించారు. నగర పాలక సంస్థ పాలకవర్గం సమస్యలపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తోందని అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి కందుకూరిఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, గొడవర్తి నవీన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, చిత్తిరి శివ, కోలా శివ నాయకులు నిమ్మల శ్రీనివాసరావు, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, కాకర్ల శ్రీను, ప్రసాద్, బాబు స్థానిక నాయకులుబి.సన్యాసిరావు, ఎమ్.దుర్గారావు, శ్రావణి, పల్లి విజయ్, భూపతి ప్రసాద్, దాసరి బాబి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన పెందుర్తి జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్



**పెందుర్తి, (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, నరవ గ్రామంలో జనసేన పార్టీ వబ్బిన జనార్ధన శ్రీకాంత్ గుడివాడ అమర్నాథ్ మాటలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కాపు కులంలో పుట్టడం వల్ల మంత్రి స్థానం వచ్చిందని మర్చిపోయి, కాపుల కోసం కట్టిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో ఆ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై పిచ్చి ప్రాలాపన చేయడం జరిగిందని, గుడివాడ అమర్నాథ్ కాపు కులంలో పుట్టడం కాపులు చేసుకున్న దౌర్భాగ్యం అని తెలిపారు. గుడివాడ గురునాథరావుకి పుట్టడం వారి కుటుంబం చేసుకున్న దౌర్భాగ్యం అని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తులు ఈ భూమ్మీద పుట్టడం మనం చేసుకున్న దౌర్భాగ్యం. ఇటువంటి వ్యక్తులు ఒక కాపు కులంలోనే కాదు మరి ఏ కులంలోను పుట్టడానికి అర్హత లేదని, పవన్ కళ్యాణ్‌పై మాట్లాడకపోతే ఈ మంత్రి పదవి పోతాదేమో అని భయంతో మాట్లాడడం జరుగుతుంది. నీ చరిత్ర తీసుకుంటే తెలుగుదేశం కార్పొరేటర్‌గా అయ్యి పార్టీలు మార్చి వైఎస్ఆర్సిపి పార్టీలో ఒక బానిస లాగా నువ్వు జీవనం సాగిస్తున్నావు అది మర్చిపోకూడదని, ఒక కాపు మంత్రి మాట్లాడుతున్నప్పుడు పక్కనున్న స్థానిక ఎమ్మెల్యే వేలమా కులానికి చెందిన అదీప్ రాజు నీ మాటలు చూసి హేళన చేసేలాగా ఉన్నాయి, తప్పకుండా పెందుర్తి నియోజకవర్గంలో ఉన్న కాపులతో పాటు మిగిలిన కులాలకు సంబంధించిన వ్యక్తులు కూడా నీ మాటలను పరిగణన తీసుకొని రాబోయే రోజుల్లో వైసీపీకి గట్టి బుద్ధి చెప్తారని తెలిపారు. ప్రజలకు ఎటువంటి మౌలిక వసతులు వంటశాల, విద్యుత్, నీరు సదుపాయం, ప్రహరీ, పార్కింగ్ ఏర్పాటు చేయకుండా హడావుడిగా కాపు కళ్యాణ మండపాన్ని ప్రారంభోత్సవం చేసి ఆ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై చెత్త ప్రలాపన చేసిన మంత్రివర్యులు మాటలును తీవ్రంగా ఖండిస్తున్నామని, నీలాంటి వ్యక్తిని పుట్టించినందుకు భగవంతుడు సిగ్గుపడుతూ భవిష్యత్తులో ప్రజల ద్వారా గతిని స్థితిని తప్పక మారుస్తారని హెచ్చరించారు.

# గుడివాడ అమర్నాథ్ దిష్టిబొమ్మను తగులబెట్టిన భీమిలి జనసేన నాయకులు



**భీమిలి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తన మంత్రిత్వ శాఖ పనులు, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడం మానేసి కేవలం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తిట్టడమే పనిగా పెట్టుకోవడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని, తన శాఖ అయిన ఐటి శాఖకి సంబంధించి ఒక్క ఐటీ కంపెనీ కానీ, కొత్త పరిశ్రమలు కానీ ఆంధ్ర రాష్ట్రం తీసుకురాకుండా, సిగ్గు లేకుండా జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అలానే సంస్కారం లేకుండా పెద్దలు అనే గౌరవం లేకుండా హరిరామ జోగయ్యని తక్కువ చేసి మాట్లాడం సిగ్గు చేటని, తక్షణమే వారికి క్షమాపణ చెప్పి, జగన్ ఆడించే తోలుబొమ్మలా ఆడుతూ తన గొయ్యి తానే తవ్వుకుంటు బలి పశువు అవుతున్నావని జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో మంత్రి దిష్టి బొమ్మకు నిమ్మకాయలు కట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 36వరోజు

## KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, గుడిమల్లం గ్రామంలో KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. గ్రామంలోని మహిళలు ప్రేమగా వినుతకి ఆహ్వానం పలికారు. గ్రామంలోని సి.సి రోడ్లు, డ్రైనేజీ కాలువల శుభ్రత, నిత్యావసర వస్తువుల ధరలు పెంపు, విద్యుత్ ధరల పెంపు మొదలగు సమస్యలను గ్రామస్థులు తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు జరిగిన మేలు గోరంత అయితే ప్రజల నుండి దోచుకున్నది కొండంత అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇచ్చి చూస్తామని గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు లోక, వినోద్ కుమార్, నితీష్ కుమార్, చందు చౌదరి, భాను, వంశీ, చంద్ర, వెంకటరమణ, బాలాజీ, ఈశ్వర్, గాంధీ, జనసైనికులు మనోజ్, రవి, రాచపాళెం వంశీ, జగదీష్, అయ్యప్ప, కళ్యాణ్ రాయుడు, భీమేస్, మురుగ, లోకేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడి కుటుంబానికి అండగా నిలిచిన తణుకు జనసేన నాయకులు

**తణుకు, (జనస్వరం) :** మండలంలోని కొమరవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఘనసాల వరప్రసాద్ మరణించారు. వారి కుటుంబాన్ని తణుకు నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జీ విడివాడ రామచంద్రరావు పరామర్శించారు. అలాగే వరప్రసాద్ కుటుంబానికి విడివాడ రామచంద్ర రావు తన వంతు సాయంగా 5000 రూపాయలు, ఎంపీటీసీ సుబ్బారావు రూ.5000లు, రేల్లి పండు రూ.5000లు మొత్తం ఆ కుటుంబానికి అందజేశారు. అలాగే వరప్రసాద్ కుమారులకు చదువు నిమిత్తం అయ్యే ఖర్చు ఇస్తానని హామీ చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు, పంతం నానాజీ, జవ్వాది ప్రసాదు, కొమరవరం జనసేనపార్టీ నాయకులు సురేష్, పండు, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కళ్యాణదుర్గంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం తీసుకురానటువంటి కార్యక్రమాన్ని జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీసుకొని వచ్చారు. కార్యకర్తలకు భరోసాగా నిలబడినటువంటి ఏకైక రాజకీయ పార్టీ జనసేనపార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం క్రియాశీలక సభ్యత్వం ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చింది. రూ.500లు చెల్లించి సభ్య త్వం తీసుకున్న సభ్యులకు అనుకోని సంఘటనల వల్ల ప్రమాదాలకు గురైతే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.50 వేల ప్రమాదవశాత్తు మరణించిన ఎడల రూ.5 లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు.

**జనసేన పార్టీకి కార్యకర్తలే బలం - వారే మా సంపద..**

జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జనసేనపార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల ఫిబ్రవరి 10 నుండి 28 వరకు జరుగుతుంది. ఇందుకోసం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జనసేన నాయకులు క్రియాశీలక సభ్యత్వం వాలెంటరు లిస్టు తయారుచేసి జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్‌కి అందజేయడం జరుగుతుంది. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఇప్పటివరకు నమోదైన అయినా వారి సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోవాలి, సభ్యత్వం తీసుకొని వారు కొత్తగా సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు ప్రమాదంలో గాయపడిన 169 సభ్యులకు రూ.60లక్షల90వేల781లు, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు 96 మంది సభ్యులకు రూ.4 కోట్ల 86 లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మొత్తం రూ.5 కోట్ల 40 లక్షల 90 వేలు 781లు జనసేనపార్టీ కార్యకర్తలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య. సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, జనసేన నాయకులు వంశీకృష్ణ, జాకీర్, సయ్యద్ కంబదూరు మండలం ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, సురేష్ తదితర జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# పఠాన్ చెరువులో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**తెలంగాణ (జనస్వరం) :** పఠాన్ చెరువు నియోజకవర్గ జనసేన పార్టీ క్రియా శీలక కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ వేమూరి శంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశం పఠాన్ చెరువు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎడమ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దామన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ పోటీ చేస్తుందని, అందరం కలిసి సమష్టిగా కలసి పోరాడుదామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపాలెం కాలువ పూడిక తీసి పైకప్పు వేయండి

## జనసేన నాయకులు గునుకుల కిషోర్



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ పదో డివిజన్ నందు రాయపేట కాలువ పూడిక తీసి దాదాపుగా నాలుగు సంవత్సరాలు అవుతుంది అని స్థానికులు వాపోవడంతో జనసేన తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ మున్సిపల్ కమిషనర్‌కి అభ్యర్థన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో కేవలం రెండుసార్లు మాత్రమే రామ్ నగర్, రాయపేట కాలువ డ్రైనేజీ పూడిక తీశారు. వ్యర్థాలు బయటపడి దోమలు విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని, కాలువ నిండిపోయి వ్యర్థాలు డ్రైనేజీ నుంచి ఇంట్లోకి వస్తున్నాయని వెంటనే కాలువ పూడిక తీయాలని కోరారు. కమిషనర్ స్పందించి సంబంధిత ఇంజనీరింగ్ కి ఈ సమస్యను తీర్చవలసిందిగా తెలిపారు.

# క్రియాశీలక సభ్యత్వ నమోదుపై సమీక్ష

**మార్కాపురం, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో జనసేనపార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ముఖ్య సమావేశం జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం రూ.500లతో తీసుకున్న వారికి పార్టీ కార్యక్రమాల వివరాలు నేరుగా పార్టీ నుంచి అందుతాయని, పార్టీ కిట్, ప్రమాదం బారిన పడి మరణిస్తే రూ.5 లక్షల నష్టపరిహారం అందుతుందని, ప్రమాదం జరిగితే ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం రూ.50 వేల వరకు పరిహారం అందజేస్తారని, ఇటువంటి క్రియాశీలక సభ్యత్వం రాష్ట్రంలో ఏ పార్టీ కూడా చేయడం లేదని, కార్యకర్తల భద్రత భరోసా భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఎంతో దూరదృష్టితో చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే జనసేన పార్టీకి బలం

- మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదును పశ్చిమలో విజయవంతం చేద్దాం.
- కీలక సమయాల్లో క్రియాశీలక సభ్యత్వం జనసైనికుల కుటుంబాలకు అండగా ఉంటుంది.
- 5000 నుండి 7500 క్రియాశీలక సభ్యత్వాలను పశ్చిమ నియోజకవర్గంలో అందించేలా కృషి చేద్దాం
- ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేద్దాం
- జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** కార్యకర్తలే జనసేన పార్టీకి బలమని పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్, విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ అన్నారు. స్థానిక కార్యాలయంలో అయన ఆధ్వర్యంలో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన డివిజన్ అధ్యక్షులు, నగర కమిటీ, రాష్ట్ర కమిటీ, అమ్మవారి ధార్మిక సేవ మండలి, అధికార ప్రతినిధి, లీగల్ సెల్, ఐటి, కృష్ణా పెన్నా మహిళా కమిటీ, కృష్ణా జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గత ఏడాది 2000 పై చిలుకు క్రియాశీలకు సభ్యత్వాలను చేశామని ఈ ఏడాది 5వేల నుంచి 7500 మంది క్రియాశీలక సభ్యులను, రాబోయే ఎన్నికల దృష్ట్యా చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, క్రియాశీలక సభ్యత్వం 500 రూపాయలతో తీసుకున్న వారికి పార్టీ కార్యక్రమాల వివరాలు నేరుగా పార్టీ నుంచి అందుతాయని, పార్టీ కిట్, ప్రమాదం బారిన పడి మరణిస్తే రూ.5 లక్షల నష్టపరిహారం అందుతుందని, ప్రమాదం జరిగితే ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం రూ.50 వేల వరకు పరిహారం అందజేస్తారని ఇటువంటి క్రియాశీలక సభ్యత్వం రాష్ట్రంలో ఏ పార్టీ కూడా చేయడం లేదని, కార్యకర్తల భద్రత భరోసా భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఎంతో దూరదృష్టితో చేస్తున్నారన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అధికార పార్టీకి ప్రత్యామ్నాయం జనసేనపార్టీ మాత్రమేనని, నాలుగు సంవత్సరాలుగా నిత్యం అధికార పార్టీ చేస్తున్న అవినీతి అరాచక అన్యాయాలను జనసేన పార్టీ మాత్రమే ఎదిరించి పోరాడి ప్రజల పక్షాన నిలిచామన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన తరపున పోతేనే మహేష్ పోటీ చేస్తారని భారీ మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌పై అవగాహనా సదస్సు



**కాకినాడ, (జనస్వరం) :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెనుగుదురు గ్రామం హరిజన పేటలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గంట నానీబాబు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తోందో, వారికీ గల 27 పథకాలను అందకుండా రద్దు చేసిందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత, కరప మండల జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో "ఇంటింటా జనసేన"



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అర్ ఎఫ్ రోడ్, ఖాజా నగర్, తిలక్ రోడ్డుల్లో క్రియాశీలక సభ్యులను కలిసి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో.. ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేనపార్టీ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ మంజునాథ్, గుండ్రగొడ్డలి ఎర్రి స్వామి, దుశ్వంత్ ఏకాంత్, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, పురుషోత్తం నాయక్, రాజు, మహేష్ కుమార్, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రతాప్, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

### జనసేన నాయకులు గునుకుల కిషోర్



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు రూరల్ 18వ డివిజన్ జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో భాగంగా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హరనాధపురం జనసేన కార్యకర్త వర్షన్ కుటుంబ సభ్యులు మద్దతును తీసుకొని ఆ ప్రాంతంలో జనసేన పార్టీ ప్రచారం నిర్వహించారు. సర్వేపల్లి కాలవ కట్టపై అర్హులైన పేదలకు అందరికీ ఇల్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇప్పటికీ అందించలేదని, కొంతమందికి అసలు నమోదు కూడా జరగలేదని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం లోనే పూర్తయిన ఇల్లు కూడా ఇంకా పేదలకు అందివ్వకుండా జాప్యం చేస్తుంది వైసీపీ ప్రభుత్వం. కొంతమంది అర్హులైన పేదలకు ఇల్లు నమోదు చేసుకోలేదు. మరి కొంతమందికి నమోదు చేసుకుని నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ సొంత ఇంటి కల నెరవేరలేదని తెలిపారు. వాయిదాలు వేసుకుంటూ పోతున్న ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు తేదీ అనౌన్స్ చేస్తే తప్ప పేదలకు ఇల్లు ఇచ్చేటట్లు లేదనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు వర్షన్, పవన్, మణి, ప్రశాంత్ గౌడ్, కంథర్, ప్రసన్న, శరవణ, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట



**ఏలూరు, (జనస్వరం) :** ప్రజా సమస్యలపై జనసేన పోరుబాటలో భాగంగా సోమవారం 37వ రోజు పాదయాత్ర ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని 3, 4వ డివిజన్ పరిధిలో ఉన్న యేసు పాదపురం, కనకదుర్గమ్మ గుడి దగ్గర నుండి నవాబు పేట, న్యూకాలనీ ఏరియాలో రెడ్డి అప్పల నాయుడు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల నాని వివక్షత చూపుతున్నారని, అట్టహాసంగా పేద ప్రజలకు అండగా ఉన్నామని, అబద్ధాలు చెబుతు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు స్తంభించిపోయాయని, కార్మికులకు పనిలేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ఏలూరులో ఉన్న ఒకే ఒక పరిశ్రమ జూట్ మిల్ కూడా మూతపడిపోయిందని, వేలాదిమంది కార్మికులు రోడ్డును పడ్డారని కార్మికుల సమస్యలను పక్కనపెట్టి, గడపగడపకు కార్యక్రమంలో గొప్పలు చెప్పుకుంటున్నారని, ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కుపై ప్రజలను చైతన్యపరచి రానున్న ఎన్నికల్లో ప్రజా సమస్యలను వారికి ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయడమే జనసేన పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ప.గో.జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, మాజీ డిప్యూటీ మేయర్ జనసేన నాయకులు శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశి నరేష్, ఉపాధ్యక్షులు సుందరనీడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు కార్యదర్శిలు కందుకూరి ఈశ్వర రావు, కుర్మా సరళ, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, బుడిరెడ్డి బలరాం, మజ్జి శ్రీను, బుద్దనాగేశ్వరావు, నగర కోశాధికారి పైడి లక్ష్మణరావు,1 టౌన్ మహిళ కార్యదర్శి ప్రమీల రాణి, సంయుక్త కార్యదర్శి దుర్గా బి, నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, బొండా రాము నాయుడు, నిమ్మల శ్రీనివాసరావు, పొన్నూరు రాము, రాజు, కె. శ్రీను, సింగ్, కె. శివ, వినోద్, బాలు, ఆనంద్, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలి

### పాలకొండ జనసేన నాయకులు

**పాలకొండ, (జనస్వరం) :** వీరఘట్టం మండలంలోని జనసేన నాయకులు రైతులను కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షాణ జనసేన నిలుస్తుందని జనసేనపార్టీ నాయకులు మత్స. పుండరీకం, బి.పి.నాయుడు, జనసేన జానిలు అన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రైతుల దగ్గర నుండి దాన్యం కొనుగోలు చేయాలని, దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న వైసీపీ ప్రభుత్వమని, మిలర్లతో కుమ్మకైన వైస్సార్సీపీ నాయకులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని, వైస్సార్సీపీ నాయకుల అండదండలతో 81 కేజీల బదులుగా 84 కేజీలు తీసుకుంటున్న మిల ర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతులకు ట్రక్ సీట్లు ఇవ్వటంలో వైసీపీ నాయకులుదే పై చేయిగా ఉందని, అగ్రికల్చర్ అధికారులు నామ మాత్రంగా ఉన్నారని, ఇప్పటి వరకు ప్రభుత్వం తీసుకున్న ధాన్యానికి తక్షణమే డబ్బులు చెల్లించా లని, మిగులు ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, రైతుల పక్షాణ నిర్లక్ష్య వైకరిని చూపిస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, వారం రోజుల్లో రైతుల సమస్యలను నెరవేర్చకపోతే, రైతుల పక్షాన - జనసేన కార్యక్రమంలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్, వావిలపల్లి నాగభూషన్, రైతులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ ప్లాన్‌పై చర్చా వేదిక



**విశాఖపట్నం, (జనస్వరం) :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, పారిశ్రామిక ప్రాంతం, మల్కాపురం అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ సబ్ - ప్లాన్ పై చర్చా వేదికను జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జనసేన పార్టీ నాయకురాలు యజ్ఞశ్రీ, నాయకులు దేవన్ రాజు, స్వరూప్, గిరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తోందో, వారికీ గల 27 పథకాలను అందకుండా రద్దు చేసిందో తెలియజేశారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం, వైఫల్యాలు, జనసేనపార్టీ అధికారంలోకి వేస్తే ఏ విధంగా దళితులకు అండగా నిలుస్తుందనీ తెలియజేసి వారిచే పాంప్లేట్ ఆవిష్కరించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## లాయర్ జయరాం రెడ్డి అధ్వర్యంలో "ఇంటింటా జనసేన"



**అనంతపురం, (జనస్వరం) :** నియోజకవర్గంలోని అశోక్ నగర్ అంబేద్కర్ భవన్ పరిసర ప్రాంతాలనందు అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో.. ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేనపార్టీ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ మంజునాథ్, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, పురుషోత్తం నాయక్, రాజు, మహేష్ కుమార్, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రతాప్ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ అనుకొని శిలాఫలకం వేయడం అవసరమా?

**- వెల్లంపల్లి శ్రీనివాస్ తన బినామీల ద్వారా మరుపిల్ల చిట్టి కాంగ్రెస్ ఆఫీసును కుట్రపూరితంగా కొట్టేయాలనుకోవడం నిజం కాదా?**

**- చిట్టి కాంగ్రెస్ ఆఫీసును, అమ్మవారి దొడ్డిని కొట్టేసి వెల్లంపల్లి శ్రీనివాస్ తన బినామీల ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలనుకున్నారు.**

**విజయవాడ, (జనస్వరం) :** ట్రాన్స్ఫార్మర్ ఆనుకొని శిలాఫలకం వేయడం అవసరమా? అని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట్ మహేష్ అన్నారు. మంగళవారం ఉదయం 53వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ ఆనుకొని శిలాఫలకం వేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఈ ప్రాంతంలో లారీలు మినీ లారీలు తిరుగుతూ ఉంటాయని, ట్రాన్స్ఫార్మర్ కు



ఏదైనా రిపేర్లు చేయవలసి వస్తే శిలాఫలకం అడ్డంగా ఉందని, ఈ శిలాఫలకం ఏర్పాటు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, వెల్లంపల్లి శ్రీనివాస్ తన బినామీల ద్వారా మరుపిల్ల చిట్టి కాంగ్రెస్ కార్యాలయాన్ని, అమ్మవారి దొడ్డిని తన బినామీల ద్వారా కుట్రపూరితంగా కొట్టేసి అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలనుకున్నారని, కానీ చిట్టి కాంగ్రెస్ పెద్దలు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని, వెల్లం పల్లి శ్రీనివాస్ ఇప్పటికే వెల్లంపల్లి ట్రస్ట్ పేరుతో అనేక ప్రభుత్వ భూములను కాజేసి తన ట్రస్ట్‌లో కలిపేసుకున్నారని, వాటిలో భాగంగానే పురా వస్తు, ఇరిగేషన్, కార్పొరేషన్, కార్మిక శాఖకు చెం దిన భూముల్ని కబ్జా చేశారని ఇప్పుడు మరుపిల్ల చిట్టి కాంగ్రెస్ కార్యాలయం వంతు వచ్చింద న్నారు. ఇక్కడ కావాలని శిలాఫలకం వేశారని రోడ్డు చివరు వేస్తే వారికి వచ్చే ఇబ్బందేంటో వైసీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## పేదలకు అందని హౌస్ ఫర్ ఆల్ ఇల్లు

### గునుకుల కిషోర్

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు రూరల్ 18 డివిజన్ జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో భాగంగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హరనాథపురం జనసేన కార్యకర్త వర్షన్ కుటుంబ సభ్యులు మద్దతును తీసుకొని ఆ ప్రాంతంలో జనసేన పార్టీ ప్రచారం నిర్వహించారు. సర్వేపల్లి కాలవ కట్టపై అర్హులైన పేదలకు అందరికీ ఇల్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇప్పటికీ అందించలేదని, కొంతమందికి అసలు నమోదు కూడా జరగలేదని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయిన ఇల్లు కూడా ఇంకా పేదలకు అందివ్వకుండా జాప్యం చేస్తుంది వైసీపీ ప్రభుత్వం. కొంతమంది అర్హులైన పేదలకు ఇల్లు నమోదు చేసుకోలేదన్నారు. మరి కొంతమందికి నమోదు చేసుకుని నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ సొంత ఇంటి కల నెరవేరలేదన్నారు. వాయిదాలు వేసుకుంటూ పోతున్న ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు తేదీ అనౌన్స్ చేస్తే తప్ప పేదలకు ఇల్లు ఇచ్చేటట్లు లేదనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో వర్షన్, పవన్, మణి, ప్రశాంత్ గౌడ్, కంథర్, ప్రసన్న, శరవణ, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లు బిల్లులు రాక తాళిబొట్లు కుదువ పెట్టే పరిస్థితి

**- పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 267వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వివిధ ప్రభుత్వ పనులు చేపట్టే చిన్నాచితకా కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు విపరీతమైన ఆర్థిక కష్టాల్లోకి వెళ్ళిపోయి ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నుండి బిల్లులు వస్తాయి కదా అప్పుసొప్పులు చేసి పలు పనులు చేసిన వారికి నేటికీ బిల్లులు రాకపోవడంతో, ఇంక మిగిలి ఉన్న ఈ ప్రభుత్వ కాలంలో వస్తాయన్న నమ్మకం లేకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. పవనన్న ప్రజాబాటలో తనకు ఎదురైన ఓ సంఘటనని గుర్తు చేసుకుంటూ వైసీపీ కార్యకర్తగా ఉండే వ్యక్తి ఈ ప్రభుత్వం తమదే కదా అని నమ్మి కాంట్రాక్టు పని చేస్తే 30 లక్షల రూపాయల వరకు బిల్లు ఆగిపోయి ఉందని, చేసిన అప్పులు తీర్చేందుకు ఇంట్లో ఆడవారి తాళిబొట్టుతో సహా దాచుకున్న బంగారాన్ని తాకట్టు పెట్టాల్సి వచ్చిందని వాపోయారన్నారు. ఇలా ఎంతో మంది ఆర్థికంగా కుదేలై తమ బాధలు బయటకు చెప్పుకోలేక ఈ ప్రభుత్వంలో నరకయాతన అనుభవిస్తున్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటెం రాజా, ఐటెం రాణి మంత్రులు.. పవన్ కళ్యాణ్ పై విమర్శలు తప్ప అభివృద్ధి ఎక్కడ ??

### మైఫోర్స్ మహేష్

**మదనపల్లి (జనస్వరం) :** ఐటెం రాజా, ఐటెం రాణి మంత్రుల తీరు అసహ్యంగా వుందని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రులు రోజా, గుడివాడ అమరనాథ్, అంబటి రాంబాబు లపై విమర్శలు గుప్పించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రులు, ఎమ్మెల్యే ప్రవర్తనతో యువత రాజకీయాల వైపు చూడాలంటేనే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బులుగు రోజా, గంట రాంబాబు, డ్యాన్స్ అమరనాథ్ అంటూ ఎద్దేవా చేశారు. యువతకు ఆదర్శంగా వుండాల్సిన ప్రజాప్రతినిధుల తీరు సక్రమంగా లేదన్నారు. మంత్రి రోజా, గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు పై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం 175 సీట్లు వస్తాయని చెప్పడం కాదని 30, 40 సీట్లకు పడిపోయి ప్రతిపక్షంలోకి వైకాపా వెళ్లిపోక తప్పదని హెచ్చరించారు వైకాపా మంత్రులు పవన్ కళ్యాణ్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల గురించి జపం చేయనిదే వైకాపా నాయకులకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కార్యకర్తలు పని చేస్తారని అన్నారు.



## ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలి

### జనసేన నాయకుడు గురాన అయ్యలు



**విజయనగరం (జనస్వరం) :** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదన్నారు. పండించిన పంటను అమ్ముకోలేక రైతులు నరకం అనుభవిస్తున్నారన్నారు. లక్ష్యాలు పూర్తయ్యాయని, ట్రక్కు షీట్లు ఇవ్వకుండా రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. సంక్రాంతి పండగ నుంచి సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రాత్రీపగలూ కల్లా ల్లో కాపలా కాసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి ఖర్చులూ వచ్చే ఆస్కారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం రైతుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన విత్తనం తోనే సాగు చేశారని, ఇప్పుడు ధాన్యం కొనుగోలుకు రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది కల్లా ల్లోనే ధాన్యం తూకం వేసి మిల్లర్ల వద్దకు చేర్చడంతోపాటు 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు వేస్తారని ముఖ్యమంత్రి చెప్పారని.. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా జరుగుతోందన్నారు. మిల్లర్లు రైతులకు సహకరించలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు గడువు పెట్టడం దారుణమన్నారు. రైతుల పక్షాన జన సేన పోరాటం చేస్తుందని, సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

## అలకిస్తూ.. ధైర్యాన్నిస్తూ..

### ప్రజా సమస్యలపై జనసేన 38వ రోజు పోరుబాట



**ఏలూరు, (జనస్వరం) :** చాలీచాలని కూలితో డొక్కాడని కార్మికుల ఆవేదన. అర్హులైనా సంక్షేమానికి దూరమైన పేదల ఆక్రందన. ఉద్యోగాలు రాక జీవితాల్ని కోల్పోతున్నామని వేదనకు గురవుతున్న యువత. ఇలా పలు వర్గాల సమస్యల్ని సావధానంగా ఆలకిస్తూ.. భవిష్యత్తులో అందరికీ న్యాయం చేస్తామని ధైర్యాన్నిస్తూ.. ప్రజల అడుగులో అడుగులేస్తూ ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని మంగళవారం జనసేనపార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు 14వ డివిజన్ గడియార స్తంభం నుండి ప్రారంభించారు. పోరుబాటను చైతన్య యాత్రగా మలిచారు. ఏలూరు నగర వీధుల్లో ఆద్యంతం అప్పలనాయుడుకు అపూర్వ స్వాగతం లభించింది. అభిమానులు పలుచోట్ల పెద్ద ఎత్తున పూల వర్షం కురిపించారు. గజమాలతో సత్కరించారు. విద్యార్థుల కేరింతలు పోరుబాటకు మరింత ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిరిపల్లి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ల శ్రీనివాస్, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు సుందరనీడు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శులు కే.సరళ, ఎట్రించి ధర్మేంద్ర, బుద్ధ నాగేశ్వరావు, బుదిరెడ్డి బలరాం, కూనిశెట్టి మురళి, పవన్, మహిళా కార్యదర్శి దుర్గ బి, ప్రియా రాణి,మేకా సాయి, దుర్గ, పొన్నూరు రాము, గెడ్డం చైతన్య, నాగేశ్వరరావు, దోసపర్తి రాజు, ప్రమీల రాణి, కోశాధికారి పైడి లక్ష్మణ రావు, చిత్తరి శివ, జనసేన అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణయపాలెంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**మంగళగిరి, (జనస్వరం) :** మంగళగిరి మండలం, కృష్ణయ్య పాలెం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలతో మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, వీర మహిళలకు పార్టీ అండగా ఉంటుంది. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరం కృషి చేయాలన్నారు. సొంత డబ్బులను ఆపదలో ఉన్న ప్రజలకు పంచి పెడుతున్న ఏకైక నాయకుడు, రాజధాని రైతులకు మొదటిగా అండగా నిలిచింది పవన్ కళ్యాణ్ అని కొనియాడరు. త్వరలో కృష్ణయపాలెంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అలాగే ఫిబ్రవరి



10 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం మూడో విడత ప్రారంభమవుతుందని తెలిపారు. కృష్ణా పాలెంలో కూడా మీ వంతు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కొందరు మహిళలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జనసేనకు మహిళల సపోర్ట్ ఉంటుందని కృష్ణాయపాలెంలో మహిళలమే గడప గడపకు తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాల గురించి వివరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి రావి రామా, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంటీఎంసీ కమిటీ కార్యదర్శులు బళ్ళ ఉమామహేశ్వరరావు, కట్టెపోగు సురేష్, మంగళగిరి మండల ఉపాధ్యక్షులు బత్తినేని అంజయ్య, పిల్లి నాగభూషణం, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శులు మేడిశెట్టి కిషోర్, అప్పికట్ల శివ బాబు, కృష్ణయ్య పాలెం గ్రామ నాయకులు వెంకటేష్, యర్రబాలెం గ్రామ అధ్యక్షులు సుందరయ్య, మంగళగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లేళ్ళ సాయి నందన్, మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, నూతక్కి గ్రామ నాయకులు షేక్ నాగుల్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, పెనుమాక గ్రామ జనసైనికులు, కృష్ణయపాలెం గ్రామ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## “ఆంధ్రా అభివృద్ధి - జనసేనతోనే సాధ్యం”

### సర్వేపల్లి జనసేన నాయకులు



**సర్వేపల్లి (జనస్వరం) :** “ఆంధ్రా అభివృద్ధి - జనసేనతోనే సాధ్యం” కార్యక్రమం 28వ రోజు ఈ కార్యక్రమం నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, వల్లూరు హరిజనవాడ గ్రామంలో జరిగింది. ఆంధ్రా అభివృద్ధి జనసేనతోనే సాధ్యం కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండ లంలోని, వల్లూరు హరిజన వాడ గ్రామంలో జనసేన నాయకులు ఇంటింటికీ కరపత్రాలు పంచారు. జనసేన నాయకులు మనుబోలు గణపతి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీ ఉంది. రాబోవు ఎన్నికల లో సీఎం అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నాడు, ఈ సారి పవన్ కళ్యాణ్ ని సీఎంని చేసుకుంటేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, రాబోవు సాధారణ ఎన్ని కలలో జనసేన పార్టీ గుర్తు అయినా “గాజుగ్లాసు” కు ఓటు వేసి జనసేన పార్టీ కి అధికారం ఇవ్వండి అంటూ తెలియజేసారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తాండ్ర శ్రీను, అన్నిమేటి వెంకయ్య పాల్గొన్నారు.

## ప్రజల అందరి ఆశీస్సులతో పవనన్న ప్రభుత్వం స్థాపిస్తారు : యు.పి.రాజు

**రాజాం, (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఉర్లాపు పోల రాజు (యు.పి.రాజు) ఆధ్వర్యంలో ఇంటిఇంటికి జనసేన పార్టీ కార్యక్రమం రేగిడి ఆమదాలవలస మండలం అంబకండి గ్రామంలో చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్ళిన యు.పి.రాజు ప్రజల సమస్యలను అధ్యయనం చేసి జనసేన పార్టీ తరపున అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ప్రజలు అందరు ఈ సారి పవన్ కళ్యాణ్‌కి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అప్పలనాయుడు, లక్ష్మ్ నాయుడు, సాయి పాల్గొన్నారు.

## కార్యకర్తకి అండగా జనసేన పార్టీ

### - ఐదు లక్షల రూపాయలు బీమా అందజేసిన జనసేన నాయకులు

**మైలవరం, (జనస్వరం) :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కీ”శే రెడ్డి రంగారావు కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. వారి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు భీమా చెక్ ను జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ మోహన రావు (గాంధీ), జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వర రావు, బొలియాశెట్టి శ్రీకాంత్, రావి సౌజన్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపాలెం జనసేన పార్టీ ఎంపీటీసీ పోలిశెట్టి తేజ, గ్రామ అధ్యక్షుడు తిరుమల శెట్టి పవన్, చెల్లు చిన్నస్వామి నాగబాబు, చెరుకుమల్లి సురేష్, ఎర్రంశెట్టి నాని, శీలం బ్రహ్మయ్య, కోలా రాజు, ఎర్రబెల్లి నరసింహారావు, బుల్లా రాజు, జిల్లా, మండల, గ్రామ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి



**ధర్మవరం, (జనస్వరం) :** ఈ నెల 10 28వ తేదీ వరకు మూడవ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకోవడం వలన 5 లక్షల రూపాయల జీవిత భీమా సౌకర్యం, 50 వేల రూపాయల మెడికల్ ఖర్చులు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క జనసైనికుడి కుటుంబానికి భరోసాగా ఉంటుందనే ఉద్దేశంతోనే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యకర్తలు, గతంలో సభ్యత్వం తీసుకున్న వారు తిరిగి వారి సభ్యత్వాలను రెన్యువల్ చేసుకొని కొత్త వాళ్లకు కూడా సభ్యత్వ నమోదు చేయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పార్టీని మరింత బలోపేతం చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిలకం మధుసూదన్ రెడ్డి కోరారు. గతంలో క్రియాశీలక సభ్యత్వాలు చేసిన వాలంటీర్స్ కు, జిల్లా కమిటీ సభ్యులకు, మండల అధ్యక్షులకు, ధర్మవరం పట్టణ కార్యనిర్వహణ కమిటీ సభ్యులకు, నియోజకవర్గ నాయకులకు మీటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

## నిడమర్రు జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా నిమ్మల దొరబాబు



**నిడమర్రు, (జనస్వరం) :** జనసేనపార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడంతో పాటు పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధ తతో పనిచేయాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ లక్ష్మీనా రాయణ, ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం ఉంగు టూరు నియోజకవర్గంలోని మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా నిమ్మల దొర బాబును నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యా వైద్యం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన్న రత్తయ్య, ఉంగుటూరు నియోజకవర్గ జనసేన నాయకులు వంగా రఘు, చింతలపాటి బాసి రాజు, బెతు మురళి, తోట పవన్, తానేటి జోగేశ్వరరావు, నిడమర్రు గ్రామ కమిటీ సభ్యులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు జనసేనపార్టీ ఆధ్వర్యంలో చేజర్ల మండలంలోని నడిగడ్డ అగ్రహారంలో ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సహకారంతో స్వర్ణ భారత్ ట్రస్ట్ సౌజన్యంతో, చేజర్ల మండల ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నలిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ నడిగడ్డ అగ్రహా రంలో ఉచిత కంటి వైద్య శిబిరం చేపట్టడం జరిగింది. అదేవిధంగా కంటి ఆపరేషన్లు అవసరమైన వాళ్లకు జనసేన పార్టీ సొంత ఖర్చులతో ఉచిత కంటి ఆపరేషన్లు చేసే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం జరిగింది. అదే విధంగా ఆత్మకూరు నియోజవర్గంలో ఏ గ్రామంలో అయినా కంటి సమస్య లతో బాధపడుతుంటే వాళ్లకి జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ యాదవ్, జనసేన నాయకులు హరీష్, హరి బాబు, చైతన్య, ఆదర్శ్, రెహమద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇవ్వాల్సి వస్తుందని దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు ఇవ్వట్లేదు

### - పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 268వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పలువురు దివ్యాంగులు పింఛన్ అందట్లేదనే అంశం తెలిసిందని, వార్డు సచివాలయాల్లో సంప్రదిస్తే దివ్యాంగుల గుర్తింపు సదరం ధ్రువపత్రాలను తెమ్మంటున్నారని కానీ వారు ఎన్నో వ్యయప్రయాసలను ఓర్చుకుని వైద్య కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ధ్రువపత్రాలను ఇవ్వడం లేదని, కేవలం పింఛన్లు ఇవ్వాల్సి వస్తుందనే కారణం చేతే ప్రభుత్వం ఇలా చేస్తోందని దుయ్యబట్టారు. దివ్యాంగుల ఉసురు కూడా ఈ ప్రభుత్వం పోసుకుంటోందన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రం దిక్కుతోచని స్థితిలో ఉందనేందుకు ఈ అంశం ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే పవనన్న రావాలని, ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కొండంత ధైర్యం.. క్రియాశీలక సభ్యత్వం కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 269వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10 నుండి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యకర్త లందరికీ ఒక వరం లాంటిదని అన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల సాయం, గాయపడిన వారికి 50 వేల రూపాయల సాయం ఈ సభ్యత్వం ద్వారా అందుతుందని అన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదం సంభవించినప్పుడు పార్టీ అండగా నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ గారు కార్య కర్తల సంక్షేమం కోసం పాటు పడేవారని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకో వడంలో ముందుంటారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చెత్త బండ్లు కనబడుటలేదు : గునుకుల కిషోర్



**నెల్లూరు (జనస్వరం) :** ఆత్మీయ పలకరింపులో భాగంగా 22వ డివిజన్ కార్యకర్త మని కుటుంబ సభ్యులను పార్టీకి మద్దతు అడిగి ఇరుగు పొరుగున వారితో జనసేన క్యాంపెయిన్ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాధనం దుర్యోగ పరుస్తూ గతంలో ఉన్న చెత్త బండ్లన్నీ చెత్తకుప్పలో వేసి కొత్తగా తెచ్చిన 150 బండ్లు నగరంలో సరిగా తిరగడం లేదు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా వేయండి అని చెత్త పన్నులు వసూలు చేసిన ఈ చెత్త ప్రభుత్వం ఇప్పుడు చెత్తను సేకరించేందుకు కూడా రావడం లేదు. బండ్లకు పెట్రోల్ పట్టించలేక పోవడం. సిబ్బందికి వేతనాలు ఇవ్వలేక పోవడం ప్రధాన కారణంగా తెలుస్తుంది. అవగాహన లోపంతో 150 బండి తెప్పించి ఇప్పుడు తిరిగి వెనక్కి ఇచ్చే పరిస్థితుల్లో నెల్లూరు కార్పొరేషన్ ఉంది. ప్రభుత్వం మారినప్పుడల్లా ప్రజాధనం దుర్వినియోగ చేస్తూ ఇట్లాంటి చర్యలు షరా మామూలే. కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులు తమ వేతనాలు ఇవ్వలేదంటూ వీదికి ఎక్కే పరిస్థితి ఎదురయింది. సామాన్యులు చెత్త ఎక్కడ వేయాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నారు. చెత్త పన్నులు వసూలు చేసిన చెత్త ప్రభుత్వం చెత్తను తీసుకుపోవాల్సిన బాధ్యత కూడా ఉంది అని విస్మరించారు. ప్రణాళిక లోపం వల్ల ఈ వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలు ఎదుర్కొనవలసి వస్తుంది. రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం జనసేనకు పవన్ కళ్యాణ్ గారికి అవకాశం ఇచ్చి గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మని, శరవణ, సుబ్రమణ్యాం, ప్రవీణ్, ప్రశాంత్ గౌడ్, ప్రసన్న, అలేఖ్,హరి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా అనంగానే అప్పాజీ భయపడి పారిపోయారు

### విజయవాడ పశ్చిమ జనసేన నాయకులు




**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి గన్ను శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పాజీ రాజీనామా అనంగానే భయపడి పారిపోయారాని, ఓడిపోతావని మీకు స్పష్టంగా అర్థం అయిందని, ఉత్తర కుమారుడికి మించి ప్రగల్భాలు పలికారాని, రాజీనామా అనంగానే మాట నాలిక మెలిక పడ్డాయని, అభ్యర్థుల పేర్లు కూడా ప్రకటించాక మీకు చెమటలు పట్టాయని, మాటమీద నిలబడు రాజీనామా పత్రాన్ని ఫార్మేట్ లో తయారుచేసి ఎన్నికల అధికారికి సమర్పించలని, మీ ఓటమితో వెల్లంపల్లి శ్రీనివాస్ రాజకీయ సన్యాసం తీసుకుంటారా? అని, దమ్ముంటే మా సవాల్ స్వీకరించి మీ రాజీనామా పత్రాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డికి సమర్పించలని, మీరు మహేష్ మీద పోటీ చేస్తును అన్నారు అంటే ఆ మాట వినంగానే మాకు సినిమా కమెడియన్ ఆలీ గుర్తుకొచ్చారని, ఆయన కూడా పవన్ కళ్యాణ్ గారి మీద పోటీ చేస్తాను కామెడీ చేశాడని, మీరు మీ స్థాయి పెంచుకోవడానికి మహేష్‌పై పోటీ చేస్తానంటూ కామెడీ చేస్తున్నారని, మీ వార్డులో మీ ద్వారా చేపట్టిన అనధికార నిర్మాణాలు తద్వారా నువ్వు వసూలు చేసిన కోట్ల రూపాయల డబ్బుల వివరాలు తొందర్లోనే ఆధారాలతో ప్రకటిస్తామని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కేబీఎన్ కళాశాల గ్రౌండ్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు కాకుండా చేసి ఇంజనీరింగ్ కాలేజ్ గా కౌన్సిల్లో తీర్మానం చేయించినందుకు మీకు అందిన లక్షల రూపాయల ముడుపులు ఎంతో పశ్చిమ ప్రజలు మర్చిపోలేదని, సమస్యలు చెప్పమన్నావు చెప్తే దానికి పరిష్కారం ఎలాగో మహేష్ గారిని చెప్పాలంటున్నారు అంటే మీరు ఇంత అసమర్ధత? అక్రమ నిర్మాణాలు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి లేదని మరొకసారి నిరూపించారని, ముమ్మాటికీ మరుపిల్ల. చిట్టి కాంగ్రెస్ కార్యాలయం విలువైన స్థలాన్ని కొట్టేయడానికి వెల్లంపల్లి శ్రీనివాస్ బినామీ లు ప్రయత్నం చేస్తున్నారని, కాంప్లెక్స్ కట్టాలని చూస్తున్నారు ఇది ముమ్మాటికీ నిజం నిజం అని, హనుమంతరావు చేపల మార్కెట్ అభిభ్రుది పనులు ఎప్పటికి పూర్తి అవుతాయ సమాధానం చెప్పాలని అన్నారు

# రక్తదాత పురస్కార్ అవార్డు అందుకున్న గుడివాడ పట్టణ జనసైనికులు

**గుడివాడ (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో అత్యధిక రక్తదానం చేసి యువతకు స్ఫూర్తినిచ్చిన జనసేన ఆర్కే ని అభినందించి రక్తదాత పురస్కార్ అవార్డు అందజేసిన విజయవాడ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే చిరంజీవి పిలుపుమేరకు గుడివాడ పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందజేయడం కాకుండా యువతకు రక్తదానం గురించి అవగాహన చేసి గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం అందజేయడం జరుగుతుందని అలాగే చాలామంది రక్తదానం చేయాలంటే లేనిపోని అపోహలతో భయపడుతూ ఉంటున్నారన్నారు. నేను ఇప్పటికి 53 సార్లు రక్తదానం చేసిన ఆరోగ్యంగా ఉంటున్నానని దయచేసి గుడివాడ పట్టణంలో ఉన్న ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని తెలియజేశారు. హెల్పింగ్ హాండ్స్ వారు మేము చేసిన సేవలను గుర్తించి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండిరెడ్డి రామకృష్ణ చేతుల మీదగా రక్తదాత పురస్కార్ అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే ఈ అవార్డు మా టీం సభ్యులకు



నా స్ఫూర్తి ప్రదాతజనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి అంకితం అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మరీదు శివ రామకృష్ణ, జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా, షరీఫ్, అయ్యప్ప, చరణ్, సురేష్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు

**రెడ్డిగూడెం, (జనస్వరం) :** రెడ్డిగూడెంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రెడ్డిగూడెంలో ప్రారంభించారు. రెడ్డిగూడెంలోని ప్రజలకు అవగాహన కొరకు సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినోయోగించుకుని మీ కుటుంబానికి భరోసాని కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 10వ తారీకు నుండి 28వ తారీకు వరకు జరుగుతుందని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆయన కార్యకర్తల కోసం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కార్యక్రమం జనసేన క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం ఈ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే పార్టీ నుండి ఐదు లక్షల రూపాయలు తన కుటుంబ సభ్యులకు అందిస్తుందని తెలిపారు. ఒకవేళ గాయపడి హాస్పిటల్ లో జాయిన్ అయితే ఖర్చుల నిమిత్తం యాభై వేల రూపాయలు అందిస్తుందన్నారు. ఈ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం ఇప్పటికే రెండు సంవత్సరాలు విజయవంతంగా సాగిందన్నారు. గత సంవత్సరంలో మరణించిన క్రియాశీల కార్యకర్తలు 96 మందికి ప్రమాద బీమా కింద నాలుగుకోట్ల ఎనభై లక్షల రూపాయలు అందించారు ఒకరికి అయిదు లక్షల చొప్పున, ప్రమాదవసాత్తు గాయపడిన 169 మంది కార్యకర్తలకు అరవై లక్షల తొంబై వేల రూపాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చాపలమడుగు కాంతారావు, ఉపాధ్యక్షులు పాములపాటి సుందర రామిరెడ్డి, బొల్లిపోగు చంటి, మైలవరం మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య, మండల కమిటీ సభ్యులు, శివ, దుర్గాప్రసాద్, రమేష్, పి.రమేష్, అనంత్ కుమార్, రామకృష్ణ, గురు ప్రియతం, సాయి, సురేష్ ఇంకా జనసైనికులు పాల్గొన్నారు.



# నాడు ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు.. నేడు ప్రతినెలా పదో తేదీ దాటుతున్నా ఎదురుచూపులు



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 271వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగాన్ని సమూలంగా మార్పు చేస్తానంటూ గత ఎన్నికల ముందు పాదయాత్రలో మాట్లాడిన సీఎం జగన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే నాడు నేడు అని అన్నారని గుర్తుచేశారు. నాడు నేడు అంటే 2019 లో పెద్దగా ఎవరికీ అర్థం కాలేదని, నాడు జీతాలు సక్రమంగా ఒకటో తేదీకి పడుతుంటే, నేడు సక్రమంగా పడట్లేదని, ఉపాధ్యాయులందరూ లోన్ ఈఎంఐల తేదీలు మార్చాలంటూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, ఇదే నాడు నేడు అని ఎద్దేవా చేశారు. జగన్ వస్తే మెగా డీఎస్సీ వేసి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తారని అనేక నిరుద్యోగ అభ్యర్థులు ఆశలు పెట్టుకుంటే ఉద్యోగ నియామకాలు కాదు కదా ఇప్పుడు ఉన్న ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలోకి రాష్ట్రాన్ని దిగజార్చారని దుయ్యబట్టారు. ఈ అధ్వాన్న పరిస్థితుల్లో మార్పులు రావాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని, ప్రజలందరి ఆశీస్సులతో ఏర్పడబోయే పవనన్న ప్రభుత్వంలో అన్ని రంగాలను అభివృద్ధి చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay
UPI id : janaswaram@ybl